రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం

పిబ్రవరి 14, 2014

# ఆంధ్ర ప్రదేశ్ లో అందరినీ సమాధాన పరచడం అవసరం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

యు.పి.ఎ. పదవీకాలం చివరుకు చేరింది, దానికి ఈ వ్యవస్థతో ఇక ఎటువంటి అవసరమూ లేదు. "మా తరువాతనే విపత్తు వచ్చింది", అన్న మాటను యు.పి.ఎ. మిగల్చాలనుకొంటున్నది. దీని పదవీకాలంలో ఇప్పటివరకు సంస్థాగత విలువలు అడుగంటాయి, దేశ అభివృద్ధి నిదానించింది, అవినీతి వలన ప్రభుత్వ నిర్ణయాలపై విశ్వాసం ఉడిగిపోయింది.

తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు విషయంలో ఉన్న మనస్పర్ధలను తొలగించడంలో యు.పి.ఎ. పూర్తిగా కుప్పకూలింది. దాని పార్టీలోనే అది విచ్చలవిడి తన్నాన్ని ఎదుర్కొంటున్నది, దానిని నియంత్రించే స్తితిలో లేదు. ఆటంకాలు లేకుండా పార్లమెంటు సమావేశాలను జరపడం అరుదు అయిపొయింది. ఈ అడ్డంకులు ప్రధాన ప్రతిపక్షం నుండి కాదు, దాని సభ్యులవల్లనే. ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధాన మంత్రి కార్యాలయం, హోం మంత్రిత్వ శాఖలు పూర్తిగా చలనం కోల్పోయాయి, చేతిలో ఉన్న సమస్యను పరిష్కరించేందుకు ఎటువంటి చర్యా చేపట్టడం లేదు.

ఇప్పటికైనా మించిపోయినది లేదు, వివాదాలపై ఏకాభిప్రాయ సాధన వైపుగా పనిచేయ వచ్చు. సీమాంధ్రకు రాజధాని ఏర్పాటు, కొంతకాలంలో సీమంధ్రకు ఉన్నత న్యాయస్థానం, ఆ ప్రాంతానికి విభజన వలన కలిగే ప్రభుత్వాదాయ నష్టాన్ని పూరించడం, రెండు రాష్ట్రాల వారికి నీరు, విద్యుత్తు కల్పనలాంటి అంశాలపై ఏకాభిప్రాయ సాధన ఇప్పుడుకూడా సాధ్యం. ఝార్ఖండ్, ఉత్తరాఖండ్, చాట్టిస్ గర్ రాష్ట్రాలు ఏర్పాటుచేసే కాలంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఈ అంశాలను ముందుగానే పరిష్కరించింది. గురువారం నాడు పార్లమెంటు స్తంభించి పోవడం, వికృతమైన దృశ్యాలు చోటుచేసుకొవడం కాంగ్రెస్ రెచ్చగొత్తడంతో జరిగినవే. అడ్డంకులు సృష్టించిన వారు మొత్తం యు.పి.ఎ.కి సంబంధించిన వారు. తెలంగాణా, సీమాంధ్ర ప్రతినిధుల మధ్య ఉన్న అభిప్రాయ బేధాలను సమాధాన పరిచేందుకు ప్రయత్నించలేదు. అటువంటి ఏకాభిప్రాయ సాధనకు ప్రభుత్వం ఒక వేదికను కూడా కల్పించలేదు. ఆ రెండు ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను గురించి పార్లమెంటులో చర్చించలేదు. అందువలన, భారత పార్లమెంటుకు చెడ్డపేరు వస్తున్నది. పార్లమెంటులో జరిగిన సంఘటనల నుండి ఉత్పన్నమవుతున్న రాజకీయ వేత్త యొక్క వ్యంగ్యచిత్రం ప్రజల మనసుల్లో నిలిచిపోయేట్టున్నది. తెలంగాణా, సీమాంధ్ర ప్రజలు రెండువైపులా తమకు అన్యాయం జరుగుతున్నదన్న ఆలోచనలో ఉన్నారు. పాలనా విధానాల పరంపర నుండి యు.పి.ఎ. సెలవు తీసుకోన్నది. ఇప్పుడు కూడా పార్లమెంటుకు లోపలో లేక బయతో తెలంగాణా ఏర్పాటుకు ఏకాభిప్రాయ సాధన కొరకు వేదికను ఏర్పరిస్తే తెలంగాణా ఏర్పాటుకు, సీమాంధ్ర ప్రజల సమస్యలను తీర్చేందుకు ఒక మార్గాన్ని సుగమం చేయవచ్చు.

★★★★★